## నేడు జఫర్‌గఢ్‌కు పల్లా, రాజయ్య రాక

జఫర్‌గఢ్, ఏప్రిల్ 16 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభ సన్నాహక సమావేశాల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య గురువారం జఫర్‌గఢ్‌కు రానున్నట్లు పార్టీ మండల ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి తెలిపారు. జఫర్‌గఢ్‌లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ జఫర్‌గఢ్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మహేందర్‌రెడ్డి కోరారు. సమావేశంలో కడారి శంకర్, మంద రాజయ్య, మారెపల్లి కర్ణాకర్, ఆకారపు యాకయ్య, నాయిని నరేశ్, పెంతల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## 19న జనగామకు హైకోర్టు జడ్జి రాక

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 16 : రాష్ట్ర హైకోర్టు పరిపాలనా జడ్జి జే అనిల్ కుమార్ ఈ నెల 19న ఉదయం 10 గంటలకు జనగామ జిల్లాలో పర్యటిస్తారని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్ర శర్మ తెలిపారు. పర్యటన అనంతరం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

నర్మెట/తరిగొప్పుల : నర్మెటలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీపీవో స్వరూపారాణి బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీని పరిశీలించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా కార్యదర్శులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో అరివింద్, పంచాయతీ కార్యదర్శులు కందకట్ల శ్రీధర్, వంశీ, యాకుబ్, గణేశ్, అనిల్, శ్రీకాంత్, లింగం ఉన్నారు. అలాగే, తరిగొప్పుల మండలంలోని అంకుషాపుర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డీపీవో స్వరూపారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ, ఇంటి పన్నులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని కార్యదర్శి అమనగంటి మహేందర్‌కు సూచించారు.

## బచ్చన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

బచ్చన్నపేట, ఏప్రిల్ 16 : మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం బచ్చన్నపేట పంచాయతీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి రామారావు హాజరై శిబిరం ప్రారంభించి, వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం గ్రామస్తులకు మందులు అందజేశారు. ఎంపీడీవో వెంకటమల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి నరసింహాచారి, నల్లగోని బాలకిషన్ గౌడ్, గుర్రపు బాలరాజు, అల్వాల రమేశ్, వైద్యులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**PLOT FOR SALE**

★ వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565



జనగామ చౌరస్తా : 20వ వార్డులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జఫర్‌గఢ్ : తిమ్మంపేటలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


జనగామరూరల్ : గానుగుపహాడ్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

- ఊరూరా సన్నాహక సమావేశాలు, పోస్టర్ల ఆవిష్కరణ
- పలు చోట్ల జోరుగా ప్రచార కార్యక్రమాలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 16 : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనగామ పట్టణ బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 20వ వార్డులో చలో వరంగల్ ప్రచార వాల్ పోస్టర్లను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పసుల ఏబేల్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కేసీఆర్ సారథ్యంలో జరిగే బహిరంగ సభకు నాటి తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలోపదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేయకుండా మొండిచేయి చూపెడుతోందని విమర్శించారు. కార్యక్రమంలో 20వ వార్డు అధ్యక్షుడు దామెర రాజు, నాగులపల్లి శ్రీశైలం, జాయ శ్రీశైలం, నోముల శ్రవణ్, కర్రె అరుణ్, గవ్వల వినోద్, సానిక శ్రీను, భరత్ పాల్గొన్నారు.

**భారీగా తరలిరావాలి**

జనగామ రూరల్ : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు, రైతులు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని మండల బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ శానబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని గానుగుపహాడ్, పెంబర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సభను విజయవంతం చేయాలి**

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల ఇన్‌చార్జి పసునూరి మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ), ఉప్పుగల్లు, కోనాయిచలం, గర్మిళ్లపల్లి గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. పసునూరి మహేందర్, మండల పరిశీలకులు మారపాక రవి ముఖ్య అతిథులుగా హాజరై రజతోత్సవ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య ఆదేశానుసారం మండలంలోని ఆయా గ్రామాల్లో సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు మంద రాజయ్య, కడారి శంకర్, నాయిన నరేశ్‌గౌడ్, ఆకారపు యాకయ్య, పులి ధనుంజయ్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


తరిగొప్పుల : మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**లింగాలఘణపురంలో..**

లింగాలఘణపురం :మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సన్నాహక సమావేశాలు చేపట్టి రజతోత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ బసవని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేంద్రరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చదరపల్లి శేఖర్, మండల మాజీ అధ్యక్షుడు ఎదురు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్‌రెడ్డి నాయకులు కామెడీ యాదగిరి, కామెడీ వెంకటేశ్, ఎడ్ల రాజు బెజ్జం, చంద్రయ్య, అశోక్, గండి యాదగిరి పాల్గొన్నారు.

**తరిగొప్పులలో..**

తరిగొప్పుల : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను గోడలకు అతికించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు రాబోయే రోజుల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలివేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, నాయకులు దామెర ప్రభుదాస్, భూక్యా జులాల్ నాయక్, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, భూస యాదయ్య, బత్తిని సురేందర్ గౌడ్, సుంకరి సారయ్య, జైపాల్ పాల్గొన్నారు.

**కొడకండ్లలో..**

కొడకండ్ల : రజతోత్సవ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై జనంలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీకొండ వెంకటేశ్వర్ రావు, మేటి సోమరాములు, ఎండీ ఆసీఫ్, చెంచు రాజిరెడ్డి, దేశగాని సతీశ్, భూక్యా మంగ్యా పాల్గొన్నారు.

**చిల్పూరులో వాల్ పెయింటింగ్**

చిల్పూరు : రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో వాల్ పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉద్యమారి రాజ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నారగోని రాజు గౌడ్, చిల్పూర్ గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల ప్రవీణ్ కుమార్, నాయకులు గాదె ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర పాల్గొన్నారు.


కొడకండ్ల : మండల కేంద్రంలో సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజీ


చిల్పూరు : మండల కేంద్రంలో గోడలపై బీఆర్ఎస్ వాల్ రైటింగ్‌ను ప్రారంభిస్తున్న నాయకులు


## శ్మశానవాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని శ్మశానవాటికలో పెరిగిన పిచ్చి మొక్కలను ఉపాధి హామీ కూలీల ద్వారా తొలగించాలని కోరుతూ ఎంపీడీవో శ్రీనివాస్‌కు సామాజికవేత్త బిర్రు నాగేశ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికల్లో తుమ్మచెట్లు పెరగడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని ఆయన కోరారు.


జఫర్‌గఢ్ : ఎంపీడీవో సుమన్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎఫ్‌ఏలు

## ఎఫ్‌ఏలకు జీతాలు చెల్లించాలని వినతి

దేవరుప్పుల/రఘునాథపల్లి/జఫర్‌గఢ్, ఏప్రిల్ 16 : మూడు నెలలుగా జీతాలు రావడం లేదని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. ఈ మేరకు దేవరుప్పులలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ఆండాళులు, రఘునాథపల్లి ఎంపీడీవో శ్రీనివాస్‌కు, జఫర్‌గఢ్‌లో ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్యకు వినతిపత్రాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడిచినా సమస్యలు మాత్రం ఏ ఒక్కటి పరిష్కరించలేదని ఆరోపించారు. దేవరుప్పులలో ఎఫ్‌ఏల సంఘం బాధ్యులు రాగిపల్లి యాకయ్య, బండాళు భూపాల్, నాగంపల్లి ధర్మాజీ, ఉప్పునూతుల నరసింహులు, పుణ్యవతి,లచ్చిరాం. మోహన్‌లాల్, నరసయ్య, జఫర్‌గఢ్‌లో ఎఫ్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు బానోత్ రవి కుమార్, బీడబోయిన రవి, తూల కుమార్, గుర్రాల అనిత, బాబు, నరేశ్, రమేశ్, హరిబాబు, ఏకనాథం, శ్రీనివాస్, శ్రీను, రాజ్‌కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.


స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు

## మూడు స్కానింగ్ సెంటర్లు సీజ్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 16 : జనగామ పట్టణంలోని మూడు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు సీజ్ చేసి, భారీగా జరిమానా విధించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో వైద్యాధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ చిన్నగేటు సమీపంలోని న్యూ విజయ స్కానింగ్ సెంటర్‌ను ఈ నెల 18వ తేది వరకు మూసివేయడంతో పాటు రూ.50వేల జరిమానా విధించినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. అలాగే, అనుమతి లేకుండా నడిపిస్తున్న సిటీ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్, శ్రీ సాయి స్కానింగ్ సెంటర్‌ను కూడా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్, ఇతర నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు అర్హులైన డాక్టర్ల ద్వారా మాత్రమే స్కానింగ్ చేయాలని ఆదేశించారు. డాక్టర్లు మారినా, మిషన్ మారినా, ఇతర మార్పులు ఏవైనా చేసినా కచ్చితంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అనుమతి పొందాలన్నారు. తనిఖీల్లో డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ కమల్‌హాసన్, ఎం ప్రభాకర్, పీ ప్రభాకర్ పాల్గొన్నారు.

## శివకల్యాణోత్సవాలు ప్రారంభం

దేవరుప్పుల, ఏప్రిల్ 16 : దేవరుప్పులలో ఉప్పుల మల్లన్న జాతరగా పేరొందిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచి ప్రారంభమైన ఈ జాతర ఈ నెల 20న ఉదయం జరిగే అగ్నిగుండాలతో ముగియనుంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకుడు పెద్దాపురం వేంకటేశ్వరశర్మ తెలిపారు.

# ఉపాధి కల్పనే ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు లక్ష్యం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి, ఏప్రిల్ 16 : పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఎర్రబెల్లి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ నెల 21న పాలకుర్తిలోని బృందావన్ గార్డెన్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్‌మేళాకు నియోజక వర్గంలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. జాబ్ మేళాకు సహకరిస్తున్న బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 100కు పైగా కంపెనీలు వస్తున్నాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా చదివి, 18ఏళ్లు పైబడిన యువతీ యువకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జాబ్‌మేళా బాధ్యులు చెరిపెల్లి దినేశ్, నాయకులు పాల్గొన్నారు.


పాలకుర్తిలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాలకుర్తి/లింగాలఘణపురం/జఫర్‌గఢ్/రఘునాథపల్లి, ఏప్రిల్ 16 : పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి, పాలకుర్తి, మల్లంపల్లి, వావిలాల, వల్మిడి, విస్నూరు, చెన్నూరు గ్రామాల్లో ఎఫ్‌ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బొబ్బల అశోక్‌రెడ్డి, లావుడ్యా మంజులతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో హనుమండ్ల ఝాన్సీరెడ్డి, తహసీల్దార్ కే నాగేశ్వరాచారి, ఎంపీడీవో ఆవుల రాములు, బ్యాంకు ఎండీ కే సత్యనారాయణరెడ్డి, ఏవో శరత్‌చంద్ర, అనుముల మల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే, లింగాలఘణపురం మండల కేంద్రంతో పాటు కుందారం, గుమ్మడవెల్లి, కళ్లెం, ఏనేబావి గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు ప్రారంభించారు. జఫర్‌గఢ్ మండలంలోని తిమ్మంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నూకల ఐలయ్య ప్రారంభించారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం, జాఫర్‌గూడెం, వెల్ది, రఘునాథపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు.


పాలకుర్తి : మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

# అంగన్‌వాడీల్లో నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి
- పలు గ్రామాల్లో ఘనంగా పోషణ్ పక్షం కార్యక్రమం

తరిగొప్పుల/దేవరుప్పుల/రఘునాథపల్లి/బచ్చన్నపేట, ఏప్రిల్ 16 : అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన భోజనం అందించడంలో రాజీపడే ప్రసక్తే ఉండొద్దని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. బుధవారం మండలంలోని అంకుషాపుర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం దేవేంద్ర, పంచాయితీ కార్యదర్శి మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు పింగిళి ఉమ, నాగపురి రాధ, ఆండాలు, వినోద, మదాసు భిక్షపతి, ఆశవర్కర్లు, కారోబార్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే, దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యురాలు జెస్సికా పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం పోషకాహార ప్రదర్శన నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఏఎన్ఎం సృజన, కవిత, ఆశలు శారద, పద్మ, మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, శ్రీలత, మంగమ్మ, ఆయాలు లక్ష్మి, శంకరమ్మ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్, ఆలీంపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత అవగాహన కల్పించారు. ఏఎన్ఎం ఆర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, ప్రేమలత, ఆశలు భాగ్యలక్ష్మి, మరయమ్మ, కవిత, వినోద, విజయ, రమాదేవి పాల్గొన్నారు. రఘునాథపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎన్ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.


తరిగొప్పుల : అంకుషాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న డీపీవో స్వరూపారాణి


దేవరుప్పుల : సింగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు


కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు కస్తూరి విజయం పుస్తకం అందజేస్తున్న విద్యాశాఖ అధికారులు

## 'కస్తూరి విజయం' ఆదర్శనీయ పుస్తకం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 16 : 'కస్తూరి విజయం' విద్యార్థులకు ఆదర్శనీయ పుస్తకమని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కేజీబీవీ పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలపై సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన కస్తూరి విజయం పుస్తకాన్ని బుధవారం కలెక్టరేట్‌లో ఆయనకు జీసీడీవో గౌసియా, ఏపీఎం శ్రీనివాస్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2004లో నెలకొల్పిన కస్తూర్బా విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుకొని ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న 60 మంది పూర్వ విద్యార్థులకు సంబంధించిన సక్సెస్ స్టోరీని కస్తూరి విజయం పేరిట పుస్తకం తీసుకురావడం అభినందనీయమన్నారు. వీరిని ప్రేరణగా తీసుకొని బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కలెక్టరేట్ ఏవో మన్సూరి పాల్గొన్నారు.

## ఆలయ భూమికి హద్దులు ఏర్పాటు

చిల్పూరు, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయ భూమికి బుధవారం హద్దులు ఏర్పాటు చేసినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఆలయ భూమి గుట్ట చుట్టూ సర్వే నెంబర్(229/1) విస్తీర్ణంలో ఉండగా గల ఆ భూమిని ఏడీ మన్నెంకొండ సర్వే చేసి, హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ధర్మకర్త మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, గణగోని రమేశ్, కొలిపాక రాజు, వేముల వెంకటేశ్వర్లు, అర్చకులు బీ రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది మోహన్, వీరన్న, శేఖ్, మహేశ్ పాల్గొన్నారు

## కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

జనగామ రూరల్, ఏప్రిల్ 16 : ఎండ తీవ్రంగా ఉండడంతో ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీవో అదనపు పీడీ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండలంలోని శామీర్‌పేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కూలీకి ప్రభుత్వం అమలు చేస్తున్న వేతనం పొందడానికి అందుకు తగ్గ పనులు చేసి కొలతలు వేసుకోవాలన్నారు. ప్రతి కూలీకి అడిగిన వెంటనే పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, ఈసీ మాధవరెడ్డి, టీఏ అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు బలి

**ప్రభుత్వ దవాఖాన ఎదుట బంధువుల ఆందోళన**

పాలకుర్తి, ఏప్రిల్ 16 : డాక్టర్ల నిర్లక్ష్యంతో పసికందు కడుపులోనే మృతిచెందిన ఘటన పాలకుర్తి ప్రభుత్వ దవాఖానలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన యాట అర్చన మంగళవారం పురిటి నొప్పులతో దవాఖానకు వచ్చింది. పరీక్ష చేసిన డాక్టర్లు నార్మల్ డెలివరీ అవుతుందని అడ్మిట్ చేసుకున్నారు. బుధవారం సాయంత్రం వరకూ డెలివరీ చేయకపోవడంతో బంధువులు డాక్టర్లను నిలదీశారు. అయినా డాక్టర్లు స్పందించకపోవడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు శిశువు కడుపులోనే చనిపోయిందని చెప్పారు. మృత శిశువును బయటికి తీశారు. దీంతో బంధువులు మృత శిశువుతో ప్రభుత్వ దవాఖానకు వచ్చి ఆందోళన చేపట్టారు. వర్ధన్నపేట ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి ఆందోళనకారులను అడ్డుకున్నారు. దీంతో ఇరువురు మధ్య తోపులాట జరిగింది. కాగా, బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు మద్దతు పలికారు.